RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు మండలం ఆ చార్యులగూడెం గ్రామంలో మంగళ వారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆదర్శప్రాయురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మైలారిశెట్టి వెంకయ్య, ముసి శ్రీనివాస్, బొడ్డుపల్లి బిక్షం, పార్టీ కార్యకర్తలు, మాజీ సర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# బేతవోలులో పట్టుకున్న రేషన్ బియ్యం

## ఇద్దరు రేషన్ డీలర్లపై కేసు నమోదు

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఇద్దరు రేషన్ షాప్ డీలర్ల ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పై ఇద్దరు రేషన్ డీలర్ల పై కేసు నమోదు అయిన ఘటన బేతవోలు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళగా బేతవోలు గ్రామం కు చెందిన ఓరుగంటి లక్ష్మీ నరసింహారావు, గజ్జి సువర్ణలు రేషన్ షాపుకు వచ్చే లబ్ధిదారుల వద్ద నుండి అక్రమంగా రేషన్ బియ్యంను కొనుగోలు చేసి రేషన్ షాప్ ఇంట్లో వేరే గదిలో నిల్వ ఉంచారు. విశ్వాసనీయ సమాచారం మేరకు చిలుకూరు పోలీసులు తనిఖీలు నిర్వహించి రేషన్ బియ్యం పట్టుకున్నారు. వీరు సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడంతో కోదాడ సివిల్ సప్లై ఆర్ఐ కృష్ణారెడ్డి పంచనామా చేశారు. లక్ష్మీ నరసింహారావు ఇంట్లో 60 బస్తాల్లో 30 క్వింటాల రేషన్ బియ్యం, సువర్ణ ఇంట్లో 32 బస్తాల్లో 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం దొరికినట్లుగా తెలిపారు. దొరికిన బియ్యాన్ని గ్రామంలో మరొక డీలర్ కు అప్పగించినట్లు తెలిపారు. రేషన్ బియ్యంని అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ డీలర్ల ఇద్దరిపై సివిల్ సప్లై ఆర్ఐ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు 6(ఏ) కేసు నమోదు చేసినట్లుగా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.





## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ CEIR టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం

**సిద్దిపేట జిల్లా - ప్రభాత సూర్యుడు:** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ CEIR టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రాజగోపాలపేట PS పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన ముక్కెర నరేష్ తండ్రి నర్సయ్య అనే వ్యక్తి తన వన్ ప్లస్ మొబైల్ ఫోను ను 04-08-2024 పాలమాకుల గ్రామంలో పోగొట్టుకున్నారు. PS నందు ఫిర్యాది ఇవ్వగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాము . వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాజగోపాల్ పేట్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి రాజగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.



## శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు కాల్వ ఒడ్డున గల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం పలువురు దాతల దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రజినీకాంత్ ఆచార్య ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, ఆలయ పూజారి రజినీకాంత్ ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు , గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**సత్తుపల్లి -ప్రభాత సూర్యుడు:** ఎమ్మెల్యే దంపతుల సూచనలు మేరకు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మరియు సత్తుపల్లి పట్టణం మున్సిపల్ ఆఫీస్ కు ఎదురుగా గల స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, యన్ యస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ యం సి చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కొత్తగూడెం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ మేట్లు

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** తమను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని మండలంలోని పలువురు సీనియర్ మేట్లు మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం ఇచ్చినట్లుగా వారు స్థానిక విలేకరులకు తెలిపారు. కొన్నేళ్లుగా ఉపాధి హామీలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్నామని పనికి తగిన వేతనం రావడం లేదని, తమను ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లుగా చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లుగా చెప్పారు.

## కోడి పందాలు, పేకాట రాయుళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ,ఎస్ఐ

### జూదాలకు పాల్పడితే జైలుకే అంటున్న కల్లూరు ఎస్ ఐ.





**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** మండల పరిధిలో పలుచోట్ల కోడి పందాలు పేకాటలు ఆడుతున్న వారికి బైండోవర్ కేసులు తప్పవని సి పి ఆదేశాల మేర సీఐ ముత్తి లింగయ్య,స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై షాకీర్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పలుచోట్ల విస్తృతంగా కోడిపందాలు,పేకాట ఆడుతున్నారని సమాచారం వచ్చినందున మండల పరిధిలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా కల్లూరు మండలం ఆంధ్ర సరిహద్దు కావడం వలన ఆంధ్ర నుంచి వచ్చి మన మండలంలో జూదాలకు పాల్పడుతున్నారనీ,గతంలో చాలామంది ఆంధ్ర వాళ్ళపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఇప్పుడు పట్టుబడ్డ ప్రతి ఒక్కరి మీద కచ్చితంగా బైండవర్ కేసు నమోదు అవుతుందనీ అన్నారు.జూదాలు మానుకోవాలని హెచ్చరించారు.లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జూదాల వలన మీకు మీ కుటుంబాలకు నష్టం జరగటమే కాకుండా మీ పిల్లలపై ఆ ప్రభావం పడుతుందని అన్నారు. కాయ కష్టం చేసుకుని సంపాదించిన డబ్బులు జూదాలకు తగలెట్టి కుటుంబాల్ని రోడ్డున పడయోద్దని,కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని ఇకనైనా జూదాలు జోలికి వెళ్లకుండా ఉండాలని సీఐ ముత్తి లింగయ్య, ఎస్సై షాకీర్ ప్రజలకు తెలియజేశారు.



## మంత్రి తుమ్మలను కలిసిన హరే కృష్ణ మూమెంట్ బాధ్యులు

**ఖమ్మం -ప్రభాత సూర్యుడు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని హరే కృష్ణ మూమెంట్ సంస్థ బాధ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా హైదరాబాద్లో కలిశారు. ఖమ్మం నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సహకరించాలని మంత్రి ని కలిసారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారం అందించే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు అల్పాహారం అందించేందుకు కిచెన్ షెడ్ అవసరం ఉన్న విషయాన్ని సంస్థ బాధ్యులు తెలపగా తక్షణమే జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తో ఫోన్లో మాట్లాడి సంస్థకు కిచెన్ షెడ్యూల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంస్థ బాధ్యులు కౌటిల్యదాస్ రవి సులోచన దాసులు మంత్రి తుమ్మల కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కలెక్టర్ తో మాట్లాడి పనులు వేగావంతం చేయాలని సూచించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## బియ్యం గింజ కొలతలు వేసి ధాన్యం కొనుగోలు మూరత్వం

### రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిబంధన ఎత్తివేయాలి

### శ్రీలంకలో రైతులు, శ్రామికులు మద్దతుతో నూతన ప్రభుత్వం



**వైరా-ప్రభాత సూర్యుడు:** సన్న రకాల ధాన్యం కొనుగోలు కు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు వరి పంట పండించిన రైతులను అవమానం చేసే మూరత్వం చర్య లాగా ఉంది అని తక్షణమే బియ్యం గింజ కొలతలు వేసి ధాన్యం కొనుగోలు చేయాలి అనే ప్రభుత్వ నిబంధనలు ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సిపిఎం కార్యాలయం లో జరిగిన స్టడీ సర్కిల్ లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా సన్న రకాల ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 32 రకాల ధాన్యాన్ని సన్న రకాల ధాన్యం గా గుర్తించి బోనస్ ఇస్తామని ప్రకటించింది అని కొనుగోలు సమయం లో ధాన్యం లో వడ్లు తీసుకుని బియ్యం చేసి మైక్రో మిషన్ లో బియ్యం గింజ పొడవు, వెడల్పు కొలతలు వేసి ప్రభుత్వం నిర్ణయం చేసిన కొలతలు ఉంటే మాత్రమే సన్న రకాల ధాన్యం గా గుర్తించి బోనస్ ఇవ్వటానికి ప్రయత్నిస్తూ రైతులను ఇబ్బందులు కి గురి చేస్తున్నారని అన్నారు, శ్రీలంకలో ప్రజలు ముఖ్యంగా రైతులు, శ్రామికులు ఆర్థిక సంక్షోభాలు నుంచి తేరుకుని నూతన ప్రభుత్వం కోసం ఓటు రూపం లో మార్పు తెచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తోట కృష్ణవేణి, నారి కొండ అమరేంద్ర,వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు

